శ్రీమతే నారాయణాయ నమః                                        శ్రీమతే రామానుజాయ నమః

# జీయర్ శతాబ్ది 2009

JIVA
శ్రీరామనగర్,
ముచ్చింతల్,
శంషాబాద్.

100

30-4-2009
నుండి
10-5-2009

## ఆహ్వాన పత్రిక

కనుమరుగవ్వే ఆధ్యాత్మిక సంపదను వృద్ధిపరచి, కలతలు తీర్చి, కలిసి సాగే జ్ఞానాన్ని మనవాళ్ళకి అందించిన 'ఉపకార రామానుజులు', "సత్సంకల్పులు' శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారు, ఇలన్ కాలిడి 100 ఏళ్ళు గడిచాయి.

వారు చేసిన ఉపకారాలకు కృతజ్ఞతతో సమర్పించే కృతజ్ఞతాపుష్పమే "జీయరు ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ" JIVA.

30.4.09 నుండి 10.5.09 దాక సాగే ఈ మహోత్సవాలలో శ్రీ కోదండరామ-రంగనాథ-వైకుంఠనాథుల ప్రతిష్ఠ, వేద విద్యాలయ ప్రారంభమూ భాగాలు.

మీ రాకతో ఉత్సవాలు వైభవాన్ని సంతరించుకుంటాయి. మీ రాకకై, ఈ దివ్య సేవ చేయాలని మా ఆకాంక్ష. మిమ్మల్ని సపరివారం సాదరం ఆహ్వానిస్తున్నాం!

జై శ్రీమన్నారాయణ!                సదా ఆచార్య సేవలో

జీయరు శతాబ్ది - 2009
ఆహ్వాన సమితి.

శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షలో....

శంషాబాద్, ముచ్చింతల్, శ్రీరామనగరంలో 29.4.2009 నుండి 10.5.2009 వరకు జరిగే

# "జీయర్‌శతాబ్ది 2009 మహోత్సవాహ్వాన పత్రిక"

## భగవద్బంధువులందరికీ స్వాగతం! వేంచేయండి!!

సూర్యుణ్ణి దీపంతో చూపడం మూర్ఖత !

శ్రీజీయర్‌స్వామివారిని పరిచయం చేయడమూ అంతే !!

అయినా సంక్షిప్తంగా తెలిపే సాహసం చేస్తున్నాం.

→ 1909, సెప్టెంబరు 1వ తేదీ, సౌమ్యనామ సం॥ నిజశ్రావణమాసపు ఉత్తరాభాద్రనక్షత్రం శ్రీవారిని ఈ భూమిపై అవతరింప చేసింది. తూర్పుగోదావరి జిల్లా, కాకినాడలో శ్రీవంగీపురం మంగయాచార్యులు, చూడమ్మ దంపతులు జననీజనకులైనారు.

→ పురిటిగదిలో 6వనాడు శిశువుపై పడగపట్టిన పామును చూచి తల్లిగారు "తిరువేంగళాచార్య" అంటూ ఆదిశేషుని పేరు పెడతామని మ్రొక్కారు. పాము నిష్క్రమించిది ప్రశాంతంగా!

→ ప్రథమదశకంలోనే ఆకులమన్నాటి చిలకమర్తి కృష్ణమాచార్య, లక్ష్మీనర్సమ్మ దంపతులు దత్తతస్వీకరించారు. శ్రీస్వామివారు అ.చి. శ్రీమన్నారాయణా చార్యులైనారు.

→ ప్రాథమిక విద్యను తమిళనాడు మధురైలో సాగించి, ఆపై గోదావరీతీరం, అర్తమూరు గ్రామం తమ నివాసంగ మార్చారు.

→ శ్రీతె.కం. గోపాలాచార్యస్వామితో పరిచయం, న్యాయశాస్త్ర, వేదాన్తవిద్యాభ్యాసం తోడుగ సాగించారు.

→ స్వతంత్ర సమరయోధుడు, దేశభక్తుడు......

గౌతమీ గో రక్షణసేవాసంఘం స్థాపన- గో గ్రాస సేకరణ, వితరణ. ఖాదీవస్త్రాలు వడకుట, అందరికీ పంచుట. గ్రామీణ స్వయంప్రతిపత్తికై గ్రామాలలో గ్రంథాలయ, పంచాయితీసభ, వార్తాసేకరణ, మొక్కలునాటుట, బావులు త్రవ్వుట వంటివాటితో చైతన్యవంతులను చేయడం.

→ 123 గృహాలలో హరిజనులకు తమ స్థలంలో "దేశంలోనే మొదటి హరిజన కాలనీ నిర్మించారు". అప్పటి కార్మిక శాఖామాత్యులు శ్రీ వి.వి. గిరిగారు 1935సం॥లో ప్రారంభించారు.

→ మహిళాచైతన్యం- యతిరాజ మహిళామండలి స్థాపన, వారిచే పారాయణలు, పాఠ, ప్రవచనాలు, సామూహికపూజలుచేసే పద్ధతిని ప్రవేశపెట్టారు.

→ సంస్కృత, ద్రావిడ వేదాంతాల అధ్యయనంచేసి, ప్రచారంతో పాటు, 1932 నుండి పండిత సభలను ప్రారంభించేస్తూ విశిష్టాద్వైత దర్శనానికి నూతనజీవనాన్ని పోసారు.

→ ముగ్గురు కుమారులను, ఒక కుమార్తెను కన్న పిదప 26వ ఏట భార్యావియోగము.

→ 1947లో "భక్తినివేదన" మాసపత్రికను ప్రారంభించారు. వైదిక వాఙ్మయాన్ని రక్షించే గ్రంథాలను ముద్రించారు.

ఏన్నో శిథిలమైన ఆలయాల పునరుద్ధరణ జరిపారు. ఆలయప్రాంగణాలలో కొబ్బరి, అరటిచెట్లు నాటించి, నీటివసతిని ఏర్పరచి, స్వయంపోషకాలుగ తయారుచేసారు.

→ 1954సం॥లో సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు.

→ 1954లో బదరీనాథ్‌లో కోటి హవన మహాక్రతువు చేసారు. అష్టాక్షరీ క్షేత్రనిర్మాణం ద్వారా తెలుగువారికి, దక్షిణాదివారికి, ఉత్తరదేశంవారికి రాకపోకలేర్పరచారు.

→ 1960 నుండి 1969 దాకా భారతావని అంతా 108 శ్రీరామక్రతువులు జరిపి, స్థూపాలేర్పరిచారు.

రాజమహేంద్రి, మధురై, బరంపురం జైళ్ళలో స్థూపాలేర్పరచి, మంచిమార్గంతో ఖైదీల మనసుమార్చే పద్ధతికి నాంది పలికారు.

→ 1972లో తిరుమలలో 1008 కుండాల శ్రీలక్ష్మీనారాయణ క్రతువు జరిపారు. "కారీరి" అనే హోమం ద్వారా వానకురిపించి టి.టి.డి.వారికి వైదికక్రియలపై నమ్మకం కలిగించారు.

→ 1973లో ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో "అఖిల భారత వేద విద్వత్ సమ్మేళనం" 2500మంది వేదపండితులతో జరిపారు. అప్పటి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అందులో పాల్గొన్నారు.

→ 1974 నుండి 1979 దాకా 105 స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాలు జరిపారు. నాలుగు వేదాలతో సాత్త్విక హవనం జరిపేపద్ధతికి శ్రీకారం చుట్టారు.

→ నదీపుష్కరాల ప్రాముఖ్యం తెలుపుతూ బ్రహ్మయజ్ఞాలు జరిపారు.......... ఇలా చెప్పకుంటూ పోతే శ్రీస్వామివారి కార్యక్రమాలకు అంతంలేదు. తెలుగు, తమిళ, హిందీ, భాషీయు లందరిచేత "ఆంధ్రాజీయరు"గా గౌరవాన్నందుకోవడమే కాక, అసలు "జీయరు" అంటే ఇలా ఉండాలని, పూర్వులూ ఉండేవారని నిరూపించిన మహామనీషి.

→ కాంచీపుర ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యులవారు గుణక్రీతులై "సత్యసంకల్ప" అని సంభావించుకొన్నారు మన స్వామివారిని.

వేలాది ఏండ్లుగ సాగే జ్ఞానానుష్ఠానములధార ఇది.

**10 శతాబ్దాలకు పూర్వం.......**

1017సం॥లో అవతరించిన భగవద్రామానుజులు ఆచార్యపదాన్ని సార్థకం చేసి చూపారు ఆనాడు.

కరుణ నిండిన హృదయంతో కులాల అడ్డుగోడలను కూలద్రోసి బాగుపడాలనే కోరిక కలవారందరినీ చేర్చి గోష్ఠీపుర గోపురమెక్కి తిరుమంత్రాన్ని విరజిమ్మారు విశాలహృదయులు "శ్రీరామానుజాచార్యులు".

గురువుగారి గుండె కరిగి ''మము మించినవారైరి'' "ఎంబెరుమానారే" అని గౌరవించినా గర్వపడని గంభీరోదార చరితులు "శ్రీరామానుజాచార్యులు".

ఆడంబరాలకు అందనిదీ, త్యాగానికి లొంగేదీ, ఆచరిస్తే అందేదీ "భక్తి". ఆ భక్తి కలవారంతా భగవంతుని బిడ్డలే. శరీరానికే పరిమితమైన కులాలక్కడ అడ్డుపడవు. దేవుని దర్శనం అందరికీ సమానమని హరిజనులకు శ్రీహరి దర్శనాధికార మిచ్చిన సమతావాది "శ్రీరామానుజాచార్యులు".

మమతలను మేల్కొలిపి, మానవతను నింపే మాధవుని మనసార భావిస్తే భక్తి సామ్రాజ్యాన్నేలవచ్చని, మతభేదాల మురికిని కడుక్కోవచ్చని మేల్కోటలో బీబీనాంచారు చరిత్ర ద్వారా లోకానికి చాటిన దివ్యమూర్తి "శ్రీభగవద్రామానుజాచార్యులు".

మానవులకే కాక మేల్కోట, తిరుమల, శ్రీరంగం, కురంగనగరీవంటి దివ్యక్షేత్రాలలో దేవునికి గూడ దివ్యోపదేశములు చేసి, పంచసంస్కారములు ప్రసాదించి "ఆచార్య" పదానికీ, పదవికీ సంపూర్ణార్థాన్ని నిరూపించినవారు "స్వామి శ్రీరామానుజాచార్యులు".

అజ్ఞానతిమిరాలను పారద్రోలే ఆరని దీపాలుగా 9 గ్రంథాలను వేదవేదాంతార్థ నిర్ణాయకాలుగ రచించడమేగాక వాటిని

వ్యాపింపచేసే సమర్థులైన "74" సింహాసనాధిపతులను ఏర్పరచి లోకాన్నంతా సుజ్ఞానకాంతులతో నింపారు "యతిరాజులైన శ్రీరామానుజాచార్యులు".

వితండవాదాలతో, మాయావాదాలతో చీలికలైన సమాజాన్ని భగవత్ప్రేమసూత్రంతో, యథార్థభక్తితో దివ్యమాలికగా కూర్చారు "ఆచార్యరామానుజులు".

## 7 శతాబ్దాలకు పూర్వం.......

14వ శతాబ్దంనాటికి లోకులను ఉద్ధరించడానికి శ్రీరామానుజాచార్యులే మరోరూపమై మణవాళ మహామునులైనారు..

సంస్కృతమయమైన శాస్త్రాలసారాన్ని సులభతరం చేస్తూ ప్రాంతీయభాషలలో అందుకొనే ఒరవడిని బలోపేతం చేసారు "శ్రీ మణవాళ మహామునులు".

శ్రీరంగనాథునికే ఏడాదిపాటు వేదాంతాన్ని పాఠంచెప్పిన మొదటి గురువు "శ్రీమణవాళ మహామునులు".

శిష్యభావాన్ని పొందిన శ్రీరంగనాథుడే తన ఆదిశేషాసనాన్ని ఆచార్యపరం చేస్తూ "శ్రీశైలేశ దయాపాత్రం"..... అనే శ్లోకాన్ని అర్పిస్తే ఈనాటికీ అర్చారూపుడైన ఆదినారాయణుని ఆరాధనలందుకుంటూ ఆచార్యరత్నహారానికి మణిపూసగ ప్రకాశించే పావనమూర్తి "శ్రీమణవాళ మహామునులు".

అష్టదిగ్గజములనే పండిత ప్రకాండులనేర్పరచి రామానుజ పరంపరకు అవ్యాహత పరాక్రమాన్ని కూర్చి దిగంతములకు వ్యాపింపచేసిన ఘనకీర్తులు "శ్రీమణవాళ మహామునులు".

మానవజాతి ఆరంభమైననాటినుంచి.........

వశిష్ఠ, పరాశర, వ్యాసాది మహర్షులు.......

ప్రభావశాలులైన పూర్వాచార్యులందరూ...........

శ్రీనాథమునులు, శ్రీయామునమునులు, శ్రీరామానుజముని, శ్రీవరవరమునుల వంటి అస్మదాచార్యులంతా ఏకకంఠంతో ప్రవర్తింపచేసి సమాజాన్నుద్ధరించిన, దైవదత్తమైన శ్రీవైష్ణవ సత్సంప్రదాయ పరంపర అప్పుడప్పుడు గ్లానిని పొందుతున్నా

"యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।

అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్"

అన్నట్లు భగవంతుడే దివ్యాత్మ స్వరూపులను ఆవిర్భవింపచేస్తాడు.

కలి నిండి కరుడుగట్టే మన హృదయాలను గూడ మలచి, కర్తవ్యాన్ని బోధించే కరుణార్ద్రహృదయులు, కార్యశూరులుగ ఈ యుగంలో భగవానుడు అవతరింపచేసిన ఆచార్యులు మన ఆచార్యులు...............

**ఈ శతాబ్దంలో.......**

ఈ 20వ శతాబ్దిలో అవతరించిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు

చిన్ననాటే దైవభక్తితో సంప్రదాయ సదాచారం స్థిరంగా పాటిస్తూనే - దేశభక్తితో

స్వాతంత్ర్యోద్యమం కొనసాగించారు. సామాజిక దుర్మతలను రూపుమాపుతూ హరిజనులకు గృహనిర్మాణం వంటి కార్యాలెన్నో సాగించారు.

దైవదూషణ చేసేవారిని ప్రేమతో పరివర్తన చెందేట్టు చేసారు. యజ్ఞయాగాదులకు ఫలమిచ్చే శక్తి ఉన్నదని కారీరి వంటి ఇష్టులు చేసి నిరూపించారు. వేదాలకు, వైదిక క్రియలకు సమాజశ్రేయస్సే లక్ష్యమని వేలాది వేదపండితులను ఒకచోట చేర్చి అఖిలభారతీయ వేద విద్వత్ సదస్సుల ద్వారా తెలియజెప్పారు.

నైతిక విలువల పాలనకు ధార్మిక చైతన్యానికి సమాజ ఏకీకరణకు ఉత్తమ శిక్షణకేంద్రాలు ఆలయాలని వాటి పరిరక్షణ, వాటిని పవిత్రంగా ఉంచుకోవడం ప్రతిపౌరుడి ప్రథమ కర్తవ్యమని వందలాది ఆలయాల జీర్ణోద్ధరణ, నూతన ప్రతిష్ఠల ద్వారా సమాజానికి చాటారు శ్రీస్వామివారు.

చివరకు జైళ్ళలో మ్రగ్గే ఖైదీలకు శిక్షద్వారా కాక మానవతా విలువల శిక్షణ ద్వారా పరివర్తన సులభమని రాజమహేంద్రి, మధురై, బరంపురం జైళ్ళలో నిర్మించిన శ్రీరామక్రతు స్థూపాల ద్వారా స్పష్టపరచారు మన శ్రీస్వామివారు.

భాషాపరంగ వేరువేరు రాష్ట్రాలైనా ఆధ్యాత్మిక భావజాలంతో దేశాన్ని ఒకటిగా ఉంచడం సాధ్యమని బదరీనాథ్‌లో జరిపిన అష్టాక్షరీ క్రతువు ద్వారా నిరూపించిన జాతీయవాది శ్రీస్వామివారు.

శ్రీస్వామివారు అవతరించి ఈ 2009వ సంవత్సరానికి 100సంవత్సరాలు పూర్తవుతున్నాయి. వారు చేసిన దేశసేవకు, వైదికసేవకు ప్రత్యుపకారం మనం చేయలేం. అయినా ఏదోరకంగ వారికి కొన్ని సేవాపుష్పాలని సమర్పిస్తూ కృతజ్ఞత తెలపాలని జరిపే ఉత్సవాలే "జీయర్‌శతాబ్ది మహోత్సవాలు".

**JIVA** ఆచార్యులకు అర్పించే ఓ చిన్ని జ్ఞానపుష్పం. అర్చామూర్తిని కేంద్రంగ, విద్యావ్యాసంగం, పరిశోధన, ప్రసారణలు లక్ష్యంగ ఏర్పడ్డ సంస్థ **"JIVA"** (జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమి).

దీనియొక్క మొదటిభాగం 30.4.09 నుండి 10.5.09 వరకు జరిగే దివ్యాలయ ప్రతిష్ఠద్వారా జాతికి అంకితమౌతోంది.

ఇది మనందరికోసం. ఈ అపూర్వసేవలో మనందరం పాల్గొని దివ్యానందాన్ని పొందుదాం!. అందరితో పంచుకుందాం!!. రండి!!!

# ఆచార్యులంటే.... నడయాడే దైవము



శాస్త్రాలనే సముద్రసారం గ్రహించి, ఆచరించి

మనము ఆచరించేట్లు అందించే "కాలమేఘము"

కఠిన శిలలవంటి మనని అందమైన

కళాఖండాలుగ మలచగల "భక్తిశిల్పి"

మట్టిబొగ్గుల వంటి మనని మంచి

కాంతులీను మాణిక్యాలుగ మార్చు "స్పర్శవేది"

చిత్తు కాగితాల వంటి శుష్కహృదయులమైన

మనలో భక్తి చిత్తరువులు గీచి విలువపెంచు "చిత్రకారుడు"

చవుటుభూముల వంటి నిస్సార మతులమైన

మనలో సంస్కార సస్యాలను పండించు "కృషీవలుడు"

అఖండమైసాగే వైదిక పరంపరతో మనలను కూర్చే "సంప్రదాయ ప్రవర్తకుడు"

ప్రతిమనిషికీ జ్ఞాన జన్మనిచ్చే నిజమైన తండ్రి "ఆచార్యుడు"

జీవనలక్ష్యాన్ని శాసించి నిష్ప్రమాదముగ నడిపే "కర్ణధారి"

# జీయర్‌శతాబ్ది 2009
# శ్రీకోదండరామ, రంగనాథ, వైకుంఠనాథ, పెరుమాళ్ళ
# ఆలయప్రతిష్ఠామహోత్సవ దైనందినీ

## ఉదయము

| | |
|---|---|
| 7.00 - 7.30 | సేవాకాలం |
| 7.30 - 8.30 | శాత్తుముఱై, శాంతిపాఠం, పారాయ ణారంభం, తీర్థ ప్రసాదగోష్ఠి. ప్రతిష్ఠశాల, ఇష్టిశాలలో నిత్యహోమం ప్రారంభం. |
| 8.30 - 9.30 | గోపూజ, పండితుల ప్రవచనగోష్ఠి, భజనగోష్ఠి. |
| 9.30 - 10.00 | సామూహిక పూజలకు ఏర్పాట్లు. |
| 10.00 -11.30 | సామూహిక పూజాకార్యక్రమాలు. |
| 11.30 - 12.30 | పూర్ణాహుతి, ప్రసాదగోష్ఠి, |

## మధ్యాహ్నం

| | |
|---|---|
| 12.00 నుండి | యజమానులకు మంగళా శాసనములు, తదీయారాధన ప్రారంభం. |
| 1.00 - 2.00 | సాంస్కృతిక కార్యక్రమాలు. |
| 2.00 - 4.00 | హిందీలో భజనలు, ప్రవచనాలు. |
| 4.00 - 5.00 | వేదస్వస్తి. |
| 5.00 - 5.30 | శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణ. |
| 5.30 - 7.00 | అతిథిసత్కారం, శ్రీవారి ప్రవచనం. |
| 7.00 - 9.00 | సాంస్కృతికకార్యక్రమాలు, ప్రసాదవితరణ |

దినాంతము

ఈ జీయర్‌శతాబ్ది మహోత్సవాలలో పాల్గొంటూ తమద్రవ్యమును సదాచార్యసేవలో వినియోగించ దలిచే ఉదారుల కొక ఉత్తమావకాశం.

| | | | |
|---|---|---|---|
| ఒక పూట తదీయారాధనాది అన్నిసేవలకు | 5,00,000/- | ఒక కుండ యజమాని కైంకర్యానికి | 20,000/- |
| అఖండ నామసంకీర్తనకు యజమానిగ | 2,00,000/- | వేదపారాయణదారుని యాజమాన్యం | 20,000/- |
| అఖండ శ్రీవిష్ణుసహస్రనామ పారాయణ యజమానిగ | 2,00,000/- | తదీయారాధన 1000మందికి | 15,000/- |
| | | ఒక పారాయణ పండితులకు యజమానిగ | 10,000/- |
| 150మంది ఋత్విక్కులకు యజమానిగ | 1,50,000/- | బాలభోగ కైంకర్యం 1000మందికి | 5,000/- |
| ఒక పూట బాలభోగ ప్రసాద సమర్పణ | 1,00,000/- | ఒక రోజు ఋత్విక్కునకు యజమానిగ | 2,000/- |
| ✡వైదికమైన గోదానం కొరకు | 50,000/- | ఒక గోవు పూజ కొఱకు | 1,500/- |
| ఒక ఇష్టికి కైంకర్యకర్త కావటానికి | 30,000/- | ప్రతిరోజు జరిగే అష్టోత్తర శతనామ పూజకై | 216/- |

✡భారతభూమిపై లభించే అన్నిదేశీయ గోవులనూ సేకరించి ప్రతిరోజూ 108 గోవులకు వైదికంగపూజ జరుగుతుంది. గోరూపంలో ఉండే భూమాతను, సర్వప్రాణుల సుఖశాంతులకై ప్రార్థించుకొనే అపూర్వావకాశం భక్తులకు లభిస్తుంది. అవకాశాన్ననుసరించి ఎన్నిగోవులకైనా పూజ చేసుకొనవచ్చు.

వేలాది భగవద్బంధువులు ప్రీతితో పాల్గొని ఈ అపురూపమైన "జీయర్‌శతాబ్ది-2009" మహోత్సవాలలో శ్రద్ధకలిగి, భక్తజనసేవలో తమద్రవ్యానికి పవిత్రతను చేకూర్చాలనే ఉత్సాహము కలిగినవారు ధన, వస్తు రూపములలో ఏదైనా, ఎంతైనా సమర్పించి తరించే అవకాశమున్నది.

తమ బంధు మిత్ర పరివారాన్ని ప్రేరేపించి ఇలాంటి బృహత్కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని కలిగించడమూ ఇంకా గొప్పపుణ్యకార్యం.

ఎన్నెన్నో ఘనకార్యాలను చేసి ఉండవచ్చు కానీ, ఇలాంటి "జీయర్‌శతాబ్ది"ని తిరిగి సేవించగలగడం మాత్రం అసంభవం. కనుక భగవద్బంధువులు ఈ అపురూపమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆచార్య కృపాపాత్రులు కావాలని సాదరంగ ఆహ్వానిస్తున్నాము.

సదా ఆచార్యసేవలో....

జీయర్‌శతాబ్ది-2009 మహోత్సవాహ్వాన సమితి

శ్రీరామనగరం, శంషాబాద్.


వివరములకు:

08414 200695, 99481 48964, 93993 33339, 97016 22248.